ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 02 సంచిక -156 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం 11 సెప్టెంబర్ 2025

# పాలకులు కాదు ప్రజలకు సేవకులం





అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభలో చంద్రబాబు

2లో.



## సూపర్ సిక్స్ విజయోత్సవ సభ సూపర్ సక్సెస్

దసరాకు ఆటో డ్రైవర్లకు
రూ.15వేల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించిన సీఎం



- సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు
- ప్రజల జీవన ప్రమాణం పెరగాలన్నదే తమ లక్ష్యం
- జగన్ కుటిల రాజకీయాలను సహించేది లేదు
- రప్పా..రప్పా అంటూ రాజకీయంచేస్తు ఊరుకోం
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం
- అనంత సభలో సిఎంచంద్రబాబు నాయుడు
- ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు
- గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
- గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు చెక్ పెట్టాం
- అనంత సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్





## డిప్యూటీ సీఎం ఫొటో పెట్టొద్దని ఎక్కడుంది?

.. పిటిషనర్‌ను ప్రశ్నించిన ఏపీ హైకోర్టు

ప్రభుత్వ కార్యాలయాల్లో పవన్ ఫొటో ఏర్పాటుపై ఏ
హైకోర్టులో పిటిషన్

పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పు

వ్యాజ్యం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని అభిప్రాయం

కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చవద్దని తీవ్ర వ్యాఖ్యలు

డిప్యూటీ సీఎం ఫొటో ఏర్పాటుపై నిషేధం లేదని స్పష్టీకరణ

2లో.

## ప్రభుత్వం బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తోంది



చంద్రబాబు దేంట్లోనైనా దూకి చావాలి: జగన్

చంద్రబాబు నియోజకవర్గంలో కూడా రైతులు ఎరువుల కోసం బారులు తీరుతున్నారన్న జగన్

మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ధ్వజం

సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)
రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరతపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలో కూడా రైతులు మిగతాది 2లో...

## 'ఎక్సర్‌సైజ్ జాపడ్'

భారత్-రష్యా సైనిక విన్యాసాలు
ట్రంప్ హెచ్చరికలు బేఖాతరు..



2లో.

రష్యాతో కలిసి సైనిక విన్యాసాలు ప్రారంభించిన భారత్

'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో వారం రోజుల పాటు కసరత్తు

నిజ్నీ నగరంలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు

## నేపాల్ లో తెలుగు వారికోసం లోకేష్ రాయబారం

నేపాల్‌లో ఆందోళనల కారణంగా చిక్కుకుపోయిన

241 మంది ఏపీ వాసులు

బాధితులతో వీడియో కాల్ లో మాట్లాడి ధైర్యం చెప్పిన మంత్రి లోకేశ్

అందరినీ క్షేమంగా రాష్ట్రానికి తీసుకొస్తామని లోకేశ్ హామీ

వెనక్కి రప్పించే ఏర్పాట్లపై అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష



2లో.

## రక్షణ శాఖ భూములివ్వండి

రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్

రాజీవ్ రహదారి విస్తరణకు 83 ఎకరాల

భూమి కేటాయించాలని కోరిన సీఎం

తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అంశంపైనా ప్రస్తావన



ఢిల్లీ, సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఆయన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమై, మిగతాది 2లో...

## దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'

రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో సీఈసీ కీలక భేటీ

జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా సవరణ

ఈసీ చర్యను సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం



2లో.

# డిప్యూటీ సీఎం ఫొటో పెట్టొద్దని ఎక్కడుంది?

## .. పిటిషనర్‌ను ప్రశ్నించిన ఏపీ హైకోర్టు

విజయవాడ **సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటోను ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్ రాజకీయ దురుద్దేశంతో వేసినట్లుగా ఉందని అభిప్రాయపడిన న్యాయస్థానం, దానిని కొట్టివేస్తున్నట్లు బుధవారం స్పష్టం చేసింది. డిప్యూటీ సీఎం ఫొటో పెట్టకూడదని చెప్పేందుకు చట్టపరమైన నిబంధనలు ఎక్కడ ఉన్నాయని ఈ సందర్భంగా ధర్మాసనం పిటిషనర్‌ను ప్రశ్నించింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టింది. ప్రభుత్వ కార్యాలయాల్లో పవన్ కల్యాణ్ ఫొటో ప్రదర్శనకు చట్టబద్ధమైన అనుమతులు లేవని, దీనిపై ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానం రూపొందించే వరకు ఆ ఫొటోలను తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని రైల్వే విశ్రాంత ఉద్యోగి వై. కొండలరావు ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఇందులో సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శితో పాటు, పవన్ కల్యాణ్‌ను కూడా వ్యక్తిగత హోదాలో ప్రతివాదిగా చేర్చారు.
విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిజమైన ప్రజా ప్రయోజనాలు ఉన్న వ్యాజ్యాలను మాత్రమే న్యాయస్థానాలు పరిగణనలోకి తీసుకుంటాయని స్పష్టం చేసింది. రాజకీయ లక్ష్యాలను సాధించుకోవడానికి కోర్టులను ఒక వేదికగా మార్చుకోవడం సరైన పద్ధతి కాదని హితవు పలికింది. సమాజానికి మేలు చేసే అంశాలపై దృష్టి సారించాలని, అనవసర వ్యాజ్యాలతో కోర్టు సమయాన్ని వృథా చేయవద్దని సూచిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# ప్రభుత్వం బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

ఎరువుల కోసం బారులు తీరడం సిగ్గుచేటని, ఈ అవమానం భరించలేక ఆయన దేంట్లోనైనా దూకి చావొచ్చు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? అనే సందేహం కలుగుతోందని విమర్శించారు.ప్రభుత్వం కావాలనే ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి, బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తోందని జగన్ ఆరోపించారు. తమ ఐదేళ్ల పాలనలో ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కిన పరిస్థితి ఎన్నడూ లేదని గుర్తు చేశారు. "గత రెండు నెలలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యలపై పోరాడేందుకు మా పార్టీ ఆధ్వర్యంలో 'అన్నదాత పోరు' కార్యక్రమం నిర్వహించి ఆర్డీవోలకు వినతి పత్రాలు ఇస్తే, అర్ధరాత్రి పోలీసులు వచ్చి మా నేతలకు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రైతుల కోసం పోరాడటం తప్పా?" అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు.రాష్ట్రంలో పాలన ప్రజల కోసం కాకుండా దోపిడీదారుల కోసం సాగుతోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ప్రైవేటు వ్యక్తుల దోపిడీకి అప్పగించేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దేశంతో పోలిస్తే తిరోగమనంలో ఉందని, 'రెడ్ బుక్' పాలనలో ప్రజలు తమ గొంతు విప్పే స్వేచ్ఛ కూడా కోల్పోయారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. కనీస బాధ్యతలను కూడా ప్రభుత్వం విస్మరించిందని ఆయన విమర్శించారు.

# రక్షణ శాఖ భూములివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అవసరమైన రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించాలని కోరారు.మహానగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరమని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే రాజీవ్ రహదారిపై ప్యాకేజీ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అత్యవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ మార్గంలో ప్రయాణం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా, నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన మెహదీపట్నం రైతుబజార్ వద్ద పాదచారుల సౌకర్యార్థం స్కై వాక్ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోందని, దీనికి కూడా కొంత రక్షణ భూమిని కేటాయించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో తెలంగాణలో కొత్తగా సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# నేపాల్ లో తెలుగు వారికోసం లోకేష్ రాయబారం

**నేపాల్‌లో ఆందోళనల కారణంగా చిక్కుకుపోయిన**

**241 మంది ఏపీ వాసులు**

**బాధితులతో వీడియో కాల్ లో మాట్లాడి ధైర్యం చెప్పిన మంత్రి లోకేశ్**

**అందరినీ క్షేమంగా రాష్ట్రానికి తీసుకొస్తామని లోకేశ్ హామీ**

**వెనక్కి రప్పించే ఏర్పాట్లపై అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష**



విజయవాడ **సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
నేపాల్‌లో జరుగుతున్న ఆందోళనల కారణంగా రాజధాని ఖాట్మండులో చిక్కుకుపోయిన మంగళగిరి వాసులతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నేరుగా మాట్లాడారు. వీడియో కాల్ ద్వారా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. నేపాల్‌లో మొత్తం 241 మంది ఏపీకి చెందిన యాత్రికులు చిక్కుకున్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వీరిని వీలైనంత త్వరగా సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది.
మంగళగిరికి చెందిన మాచర్ల హేమసుందర్ రావు, దామర్ల నాగలక్ష్మి తదితర 8 మంది యాత్రికులు ప్రస్తుతం ఖాట్మండు ఎయిర్‌పోర్టుకు కిలోమీటరు దూరంలో ఉన్న పశుపతి ఫ్రంట్ హోటల్‌లో తలదాచుకుంటున్నారు. మంత్రి లోకేశ్‌తో వీడియో కాల్ లో మాట్లాడిన వారు తమ ఆవేదనను వ్యక్తపరిచారు. నిన్న తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేశారని, తీవ్ర భయాందోళనకు గురయ్యామని తెలిపారు. తమతో పాటు మరో 40 మంది తెలుగువారు కూడా అదే హోటల్‌లో ఉన్నట్లు వారు వివరించారు.
దీనిపై స్పందించిన మంత్రి లోకేశ్, ఎవరూ ఆందోళన చెందవద్దని, అందరినీ క్షేమంగా రాష్ట్రానికి తీసుకువచ్చే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. బాధితులతో నిరంతరం టచ్‌లో ఉండి, వారికి అవసరమైన సహాయాన్ని సమన్వయం చేసేందుకు రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును నియమించినట్లు తెలిపారు. ఈ విషయంపై మంత్రి లోకేశ్ వెంటనే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏపీ భవన్ అధికారి అర్జా శ్రీకాంత్‌తో పాటు సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముఖేశ్ కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మి ఈ సమావేశంలో పాల్గొన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న వారిని వెనక్కి రప్పించేందుకు భారత విదేశాంగ శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, సాధ్యమైనంత త్వరగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని లోకేశ్ అధికారులను ఆదేశించారు.

# 'ఎక్సర్‌సైజ్ జాపడ్' భారత్-రష్యా సైనిక విన్యాసాలు

ఢిల్లీ **సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు 'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 10 నుంచి 16వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ కసరత్తు కొనసాగుతుంది. ఇందుకోసం 65 మంది సభ్యులతో కూడిన భారత సైనిక బృందం ఇప్పటికే రష్యా చేరుకుంది. ఉగ్రవాద నిరోధక చర్యలు, సంప్రదాయ యుద్ధ రీతుల్లో ఆధునిక వ్యూహాలను పరస్పరం పంచుకోవడం ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశమని భారత రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కసరత్తు వల్ల ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు మరింత బలపడటంతో పాటు, పరస్పర విశ్వాసం, సహకారం మెరుగుపడతాయని పేర్కొంది.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ కారణంగానే భారత్‌పై ఆయన 50 శాతం సుంకాలను విధించారు. ఇటీవల జరిగిన ఎస్‌సీఓ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశం కావడం ట్రంప్ ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈ క్రమంలో భారత్‌పై 100 శాతం సుంకాలు విధించాలని ఐరోపా దేశాలపై కూడా ఆయన ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.అయితే, ఈ అంతర్జాతీయ ఒత్తిళ్లను పట్టించుకోని భారత్, తన జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోంది. రష్యాతో మైత్రిని కొనసాగించాలనే తన నిబద్ధతను చాటుతూ తాజా సైనిక విన్యాసాలను చేపట్టినట్లు స్పష్టమవుతోంది.

# దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'

ఢిల్లీ **సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే%-%ఎస్ఐఆర్) చేపట్టనున్నట్లు గతంలోనే ప్రకటించిన ఎన్నికల సంఘం.. తాజాగా ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘాల ప్రధాన అధికారులతో దేశ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మరికాసేపట్లో భేటీ కానున్నారు. బీహార్ లో ఇటీవల ఈ సర్వే చేపట్టి ఓటర్ జాబితాలో పెద్ద సంఖ్యలో అనర్హులను తొలగించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు ఈ సర్వే చేపట్టడంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, ఈసీ చర్య రాజ్యాంగబద్ధమేనని ధర్మాసనం సమర్థించింది.రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులతో జరగనున్న సమావేశంలో ఈసీ సీనియర్ అధికారులు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. బీహార్ లో ఈ విధానాన్ని అమలు చేసిన తీరును ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి వెల్లడించనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివర్లోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పాలకులు కాదు ప్రజలకు సేవకులం








**అనంతపురం సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దసరా రోజున వాహన మిత్ర పథకం ప్రారంభించి.. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు తెలిపారు.'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.
సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రయిక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీ-చర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని చంద్రబాబు తెలిపారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు- కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ- ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

**ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు**

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంఅని తెలిపారు. ఇచ్చిన హామీలకు
కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఎపి పురోగమి స్తోందని అన్నారు. ఆయన దార్శనికత రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళుతోందన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు. శివతాండవాన్ని వినిపించిన నేల ఇది.. ఎందరో కవులు, కళాకారులు పుట్టిన నేల ఇది.. సీమకు ఎప్పుడూ కరువు కాలం, ఎండా కాలమే.. దీన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అన్న ఆయన.. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు.. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని స్పష్టం చేశారు.. రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తాం.. ఏపీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతపురంలోని ఇందప్రస్థ మైదానంలో నిర్వహించనున్న ఈ సభకు హాజరయ్యేందుకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో అక్కడికి చేరుకున్నారు. దీంతో అనంతపురంలో సందడి వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో నేతలు వివరించారు. 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.











ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ ల పంపిణి

## ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన రోహిత్ మహారాజ్



**బషీరాబాద్ సెప్టెంబర్ 10 ( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్లే నారాయణ్ మహారాజ్ నివాసం లో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులకు ప్రొసిడింగ్ లను రోహిత్ మహారాజ్, వెంకటేష్ మహారాజ్ అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్లే మనోహర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా పంచాయతీ సెక్రటరీ జయాకర్ తో కలిసి మాజీ ఎంపిటీసీ నరేష్ చవాన్, మునీర్, సిద్దు, సాబయ్య, స్టేషన్ అవతల వైపు లబ్ధిదారులకు ప్రొసిడింగ్ లు అందచేశారు. ఈ కార్యక్రమం లో ఖాలిద్, రామునాయక్, శేఖర్ గౌడ్,

# ఆర్.యు.పి.పి పై అదృశ్య శక్తుల కుట్ర...

## రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...




**రాయికల్ పట్టణం. సెప్టెంబర్ 10. ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంఘ పక్షాన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ల విషయంలో గత శుక్రవారం వినతిపత్రం, శనివారం ప్రకటన అంత వరకే మా సంఘ పరిమితమైందని, వచ్చే సంవత్సరము భాషోపాధ్యాయులకు న్యాయం జరుగుతదనే ఆశాభావంతో గత ఆదివారం జరిగిన అవార్డు ల ప్రదానోత్సవంలో పాల్గొని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగినదని దాని తర్వాత మా సంఘ పక్షాన ఎలాంటి నిరసన పత్రాలు ఇవ్వలేమని, నిరసన ప్రకటనలు కూడా చేయలేమని, మా సంఘంపై, మాపై అధికారులు ఆగ్రహానికి గురయ్యే కుట్రలు జరుగుచున్నాయనీ దీనికై కొన్ని అదృశ్య శక్తులు పనిగట్టుకొని పని చేస్తున్నాయని, మా సంఘ పక్షాన మంత్రి గారికి ఏలాంటి పిర్యాధు చేయలేమని ఈ విషయంలో జరిగిన నిజానిజాలను సంబందిత అధికారులు అర్థం చేసుంటారని కోరుతూ జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాశాఖాధికారికి సంఘ పక్షాన వినతి పత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖా సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా శాఖ అధ్యక్షప్రధాన కార్యదర్శులు కటుకం నరేందర్, చంద సత్యనారాయణ, దండె రాజేందర్, అన్యారంబట్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ లను పట్టుకున్న బషీరాబాద్ ఎసై నుమన్ అలీ



**బషీరాబాద్ సెప్టెంబర్ 10 ( ప్రజా రిపబ్లిక్)** బషీరాబాద్ ఎసై నుమన్ అలీ అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ లను బుధవారం అర్ధ రాత్రి సుమారు 01:30 గంటల సమయంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా తాండూర్ మండలం నుండి బషీరాబాద్ కి వస్తుండగా మార్గమధ్యలో కాశీంపూర్ గ్రామం వద్ద పట్టుకునీ ఎసై విచారించగా వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో బషీరాబాద్ పోలీస్ స్టేటస్ కి తీసుకువచ్చారు. అట్టి ట్రాక్టర్ డ్రైవర్ ఓనర్ పరుశురాములు, నరేష్ ( తాండూర్ మండల్) కి చెందిన వారిపైన కేసు నమోదు చెయ్యడం జరిగిందని ఎసై నుమాన్ అలీ తెలిపారు.

# అనంతపురం వేదికగా ఎన్డీఏ సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్10 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్" కార్యక్రమంలో ఈరోజు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కి ఘన నివాళులర్పించిన తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లాల్ కుమార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నారాయణ ఖేడ్, సెప్టెంబర్ 10రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ ఎమ్మార్పీఎస్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన తడ్కల్ క్లస్టర్ అధ్యక్షుడు లాల్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ నుండి విముక్తి కై భూస్వాములు దొరలపై ఎర్రజెండా చేత బుని తిరగబడ్డ విప్లవ కణికం వీర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మలగా ప్రతి ఆడబిడ్డ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలుగా తెగువ ధైర్యం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తడ్కల్ క్లస్టర్ కోశాధికారి ఎర్రోళ్ల డేవిడ్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజి మాదిగ, ప్రధాన కార్యదర్శి చిలుక గంగారం మాదిగ, సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు సల్మాన్ మాదిగ, సాయిలు మాదిగ,రాజకుమార్ మాదిగ, ఘనపూర్ సాయిలు మాదిగ , చిలుక. రాములు మాదిగ, మోజేష్ మాదిగ, కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఓక వరం

## .. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు



**మెట్ పల్లి, సెప్టెంబర్ 1, రిపబ్లిక్ న్యూస్ :-** పేద ప్రజలకు ముఖ్య మంత్రి సహాయ నీది వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. బుధవారం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మేటుపల్లి పట్టణ, మండలాల కు చెందిన లబ్ధిదారులు కు మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మేటుపల్లి పట్టణం, మండలం కు చెందిన 19 మందికి 7.33 లక్షలు విలువ గల చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు పేద ప్రజలు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుండన్నారు. ఆసుపత్రి లో ఖర్చులు పలైన పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు కొంత మేర ఆర్థికంగా అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు నూతులు రవీందర్ రెడ్డి, జాఖీర్, లింగారెడ్డి, మహేందర్, భారత్ తదితరులు పాల్గొన్నారు

# పేదలందరికి పక్క ఇళ్ళు నిర్మిస్తాం

## ..ప్రతి పల్లెను అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

## - కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





**మెట్ పల్లి, సెప్టెంబర్ 10 రిపబ్లిక్ న్యూస్,** రాష్ట్రంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు.మండలంలోని కోనరావుపేట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాని, నూతన గ్రామ పంచాయతీ స్థలం ని అయన బుధవారం పరిశీలించారు. అనంతరం కోనరావుపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను, ఇటీవల కాలంలో మరణించినటువంటి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నడు లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు . పేదల సంక్షేమమామే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఇళ్ళు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కు శ్రీకారం చుట్టి నియోజకవర్గం కు 3500 ఇళ్లను మంజూరు చేసాదని కొనియాడారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం అక్కడక్కడా ఇళ్ళు ఇచ్చి చేతులు దులుపు కున్నారే తప్ప పెదాలను పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు మారు గంగారెడ్డి, మారు సాయి రెడ్డి, భూమేష్, గంగారెడ్డి పరంధామ్ తదితరులు పాల్గొన్నారు

# నందిగామ కోర్టులో జాతీయ లోక్ అదాలత్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, ప్రతినిధి సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు, కృష్ణాజిల్లా ప్రిన్సిపల్ జడ్జి జి.గోపి పర్య వేక్షణలో, ఎన్టీఆర్ జిల్లా నందిగామ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఈ నెల 13వ తేదీ ఉదయం 10:30 గంటలకు జరగనుంది.నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితరాలు విచారణకు వస్తాయి. కేసుల్లో ఉన్న కక్షిదారులు, వారి న్యాయవాదు లను సంప్రదించి సత్వరమే రాజీ చేసుకోవాలని ఆయన కోరారు.

# బిఆర్ నాయుడు రాకతో అన్నీ వివాదాలే

## టిటిడిలో సొంత ఉద్యోగుల పెత్తనం సాగుతోంది

## వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శలు



**తిరుపతి సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ పదవి చేపట్టినప్పటి నుంచి అన్నీ వివాదాలే నెలకొంటున్నాయని.. తప్పులను ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులకు దిగుతున్నారని మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ నాయుడు ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అనునిత్యం ఏదో ఒకటి అపచారం జరుగుతున్నాయి. ప్రశ్నించి మాపై వ్యక్తిగత దాడికి దిగుతున్నారు. చంద్ర గ్రహణం రోజున మహాద్వారం మూసి వేసిన తర్వాత ఇత్తడి గ్రిల్ గేటు తాళాలు వేస్తున్నారు. బీఆర్ నాయుడు సైన్యంలో ఒకరు తాళం వేస్తున్నారు. ఇది దేనికి సంకేతం.ఇది చాలా తప్పిదం. బోర్డు సభ్యుడు మహాద్వారం వద్ద పెద్ద గొడవ జరిగింది.మీ సైన్యంలో ముఖ్యుడు శ్రీవారి ఆలయంలో కులశేఖర పడి వద్ద ఆలయ డిప్యూటి ఈవో పని చేస్తున్నాడనే ఫిర్యాదులందాయి. టీడీపీ కార్యకర్తగా టివీ5 ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. బీఆర్ నాయుడు ఉన్నారనే ధైర్యంతో ఈ బరితెగింపు బయటపడింది. ఆలయం లోపల మరోముఖ్యుడు చేస్తున్న విషయం బయటకు రాలేదు. శ్రీవారి కల్యాణాలు జరపాలని తెలుగు అసోసియేషన్ జర్మనీ వాళ్ళు తరపున రవి కుమార్ వేమూరి కోరారు. సెప్టెంబర్ ఆరు నుంచి 16 చోట్ల శ్రీవారి కల్యాణాలు జరపాలని కోరారు. బీఆర్ నాయుడు తన బలంతో ఒకే చేశారు..ప్రొసీడింగ్స్ ఇచ్చారు. శ్రీవారి కల్యాణాలు మొట్ట మొదటిగా మా హయంలో సూళ్లూరుపేట దళితవాడలో ప్రారంభించాం. ఆ తర్వాత దేశ వ్యాప్తంగా , ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నాయి. శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవాలు హాంబర్గ్‌లో కళ్యాణోత్సవాలుకు టికెట్ ధర 116 యూరోలు , జంటగా కల్యాణోత్సవం 81 యూరోలు, విశేష కళ్యాణానికి 515 యూరోలు పేరుతో టికెట్లు- పెట్టడం జరిగింది. ఎన్నికల ఫండ్స్ ఇచ్చిన వారికి సంపాదించుకోవడానికి అవకాశం ఇచ్చారా.. ధనవంతులు ఇళ్లలో లక్ష్మి పూజలు మీ అనుగ్రహంతోనే జరుగుతున్నాయి. మీరు చేసిన బ్లాక్ మెయిల్ చేసినవి ఒక్కొక్కటి బయటకు తీస్తున్నాం. మీరు చేస్తున్న అవినీతిపై మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# పోలవరంతో రాయలసీమకు నీరిచ్చే ఛాన్స్

## అనంతపురం సభలో బిజెపి అధ్యక్షుడు మాధవ్ -జిఎస్టీ తగ్గింపులపై పట్టణంలో బిజెపి ర్యాలీ







**అనంతపురం సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఐక్యత ఇలాగే వర్ధిల్లుతుందని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించడానికి పెట్టిన పథకాలివి.. కేవలం సూపర్ సిక్స్ లే కాదు, చాలా సిక్స్ లు ఇప్పటికే కూటమి ప్రభుత్వం కొట్టిందన్నారు.. పోలవరం, అమరావతికి నిధులను కేంద్రం విడుదల చేసింది.. వేగంగా ఈ ప్రాజెక్టులు నిర్మితం అవుతున్నాయన్నారు.. రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తై కృష్ణా బేసిన్ కు, రాయలసీమకు 215 టీ–ఎంసీల నీరు ఇచ్చేందుకు ఆస్కారం కలుగుతుందన్నారు.. త్వరలోనే ప్రజా రాజధాని అమరావతి పూర్తి అవుతుంది. స్టీల్ ఎ÷–లాంట్ కూడా మరింత ప్రగతి సాధిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కారు హయాంలో ఏడాదిలో 9.70 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.. 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు మాధవ్.. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ఎ÷–లాంట్ వస్తోంది, అలాగే సెమీ కండక్టర్ యూనిట్ ను కూడా ఇటీ–వలే కేంద్రం కేటాయించింది.. లక్ష 30 వేల కోట్ల విలువైన 59 జాతీయ రహదారి ప్రాజెక్టులు ఏపీలో నిర్మితం అవుతాయి.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వస్తున్నాయి.. రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపే వివిధ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని వెల్లడించారు.. ఇక, జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయదారులకు, మధ్యతరగతి ప్రజలకు, చిరు వ్యాపారులకు లబ్ధి కలగబోతోంది.. వెయ్యికి పైగా వస్తువుల ధరలు తగ్గి గేమ్‌ఛేంజర్‌గా మారబోతోందని వెల్లడించారు.. ఇక, స్వదేశీ వస్తువులు కొనుగోలు చేస్తే దేశం స్వయం సమృద్ధి సాధిస్తుంది..
ఆ లక్ష్యం దిశగా రాష్ట్రం కూడా ప్రయాణిస్తోందన్నారు మాధవ్.. సూపర్ సిక్స్– సూపర్ హిట్ ప్రతీ ఇంటికి వెలుగు ఇచ్చే పథకాలు. ఈ పథకాల విజయంతో డబుల్ ఇంజిన్ సర్కార్ సత్తాను చూపిందన్నారు.. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ధ్వంసం చేసింది. మాతృభాషను కూడా తీసేసే ప్రయత్నం చేసింది.. కూటమి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తోంది. మాతృభాషను కొనసాగిస్తోందని పేర్కొన్నారు. అంతకుముందు జిఎస్టీ తగ్గింపులపై ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంత్రి సత్యకుమార్‌తో కలసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మోడీ పాలనతో సామాన్యులకు ఊరట దక్కిందన్నారు.
------

# అనంతపురం పేరు దేశవ్యాప్తంగా మారు మ్రోగేలా చేశారు..

## ఎమ్మెల్యే దగ్గుపాటి

**సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**సభ అనుకున్న దానికన్నా ఎక్కువగా గ్రాండ్ సక్సెస్ అయింది**

**సభా వేదిక నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన దగ్గుపాటి**



**అనంతపురం రాంనగర్, సెప్టెంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)** సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ద్వారా అనంతపురం పేరు దేశవ్యాప్తంగా మారు మ్రోగిందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు. అనంతపురం నగరానికి ప్రత్యేక హెలికాప్టర్ లో వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సభ వేదికపై చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ లను సత్కరించారు. వేదికపై ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మాత్రమే దక్కుతుందని అన్నారు. అనంతపురం శాసనసభ్యుడిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... తొలి విజయోత్సవ సభను.. ఇక్కడ నిర్వహించే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభకు జనం తరలి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్-2 నాటికి నగరంలో డంపింగ్ యార్డ్ సమస్యకు ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. సభ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువ స్థాయిలో జనం తరలివచ్చారని అన్నారు. సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోవడం వల్ల చాలామంది బయటే ఉండిపోయారన్నారు. కొన్నిచోట్ల ట్రాఫిక్ లోనే జనం ఉండి పోవాల్సి వచ్చిందన్నారు. ఈ స్థాయిలో సభ జరుగుతుందని ఊహించలేదన్నారు. ఇంత పెద్ద ఎత్తున జనం తరలివచ్చి అర్బన్ నియోజకవర్గంలో సభను విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు చెబుతున్నట్లు దగ్గుపాటి తెలిపారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా అభినందించారు.

## చిల్లకల్లో షార్ట్ సర్క్యూట్ - 30 లక్షల ఆస్తి నష్టం





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్10 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలోని వినాయక ఆటోమొబైల్స్ లో రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో సుమారు 30 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. సంఘటన స్థలానికి చేరుకున్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ, "షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగింది. యజమానులకు కలిగిన నష్టాన్ని అంచనా వేయించి, ప్రభుత్వం ద్వారా లభించగల ఇన్సూరెన్స్ సహాయాలు అందేలా చర్యలు తీసుకుంటాను" అని హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వీడ్కోలు





**అనంతపురం రాంనగర్, సెప్టెంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురంలో నిర్వహించిన "సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ" అనంతరం హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీ.కే.పార్థసారధి , రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ , ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్వీడ్కోలు తెలియజేశారు.

## కర్నూలు ప్రభుత్వ ప్రాంతీయ ఉచిత శిక్షణ కేంద్రంలో

# ఏఎన్ఎం కోర్స్ కు మహిళలు దరఖాస్తులు చేసుకోండి

### :- ఎస్.షర్ఫుద్దీన్ అలి(సేవా భారతి వై.ఆర్.డి.ఎస్ అధ్యక్షుడు)




**పాములపాడు సెప్టెంబర్ 10 రిపబ్లిక్ న్యూస్:-** 2025-26 విద్యా సంవత్సరానికి గాను కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విజయవాడ వారిచే నిర్వహించబడుచున్న ఉచిత మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ (ఫిమేల్ /ఏఎన్ఎం) ఉచిత శిక్షణకు ప్రభుత్వ (ఎంపిహెచ్ డబ్ల్యూ/ఎఫ్) ప్రాంతియా శిక్షణా కేంద్రం (స్త్రీలు), కర్నూలు వారి నుండి అర్హులైన మహిళా అభ్యర్థుల దరఖాస్తులు చేసుకోవాలని సేవా భారతి (వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలీ కోరారు. ఈ సందర్భంగా సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలి మాట్లాడుతూ మహిళల వయసు 17 సంవత్సరములు దాటినా వారు ( వయస్సు పరిమితి లేదు ) ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత (ఏ గ్రూపు అయినను పరవాలేదు), వొకేషనల్ మరియు వన్ సిట్టింగ్ లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందిన వారు కూడా అర్హులు అన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అప్లికేషన్ కొరకు వెబ్సైట్ http://cfw.ap.nic.in ప్రాంతీయా శిక్షణా కేంద్రం (స్త్రీలు), కర్నూలు వారి నుండి పొంది, పూర్తి చేసిన దరఖాస్తులు అక్కడనే సమర్పించవలెను. ఈరోజు నుండి 30-09-2025 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎంపీహెచ్డబ్ల్యూ(ఎఫ్) ట్రైనింగ్ స్కూల్ కు అనుభవజ్ఞులైన భోధన సిబ్బంది కూడా ఉన్నారన్నారు. శిక్షణకు ఎంపిక అయిన అభ్యర్థులకు ప్రభుత్వము వారిచే నెలవారి స్టయిఫండ్ కూడా ఇస్తారన్నారు. ఇతర వివరములకై కర్నూలు ఎంపిహెచ్ డబ్ల్యు(ఫిమేల్) ప్రాంతీయ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్- వై.జయలక్ష్మి ఫోన్-8555910104, 9059327020, 9959030873, నెంబర్లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చును లేదా స్వయంగా సంప్రదించవచ్చునన్నారు. కనుక ఈ అవకాశాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న ఇంటర్మీడియట్ చదువుకున్న మహిళలు సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందాలన్నారు.

## ఓటరు జాబితా ప్రదర్శన



**రాయికల్ పట్టణం.సెప్టెంబర్ 10. ( రిపబ్లిక్ న్యూస్)**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అభ్యంతరముల గురించి చర్చించిన తర్వాత అన్ని గ్రామ పంచాయతీలలో %MPTC% స్థానాల వారీగా తుది వోటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్ ల వివరముల ఈ రోజు మండల పరిషద్ కార్యాలయం లో జాబితాల ప్రచురించనైనదని యంపిడివొ తెలిపారు

# ఫిట్స్ రావడంతో ఇంట్లోకి దూసుకెళ్ళిన ఆటో







**చౌడేపల్లి సెప్టెంబర్ 10 రిపబ్లిక్ న్యూస్ :** మండలంలోని శెట్టిపేట గ్రామ పంచాయతీ యత్రపల్లి నుండి రాయలపేట వద్ద గల గౌదమాకులపల్లి కి వెళ్తుండగా దుర్గసముద్రం వద్ద ఆటో యాక్సిడెంట్ అయ్యింది.డ్రైవర్ విశ్వనాథకు ఫిట్స్ రావడంతో ఆటో అదుపుతప్పి నివాస గృహంలోకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో 5 మందికి రక్త గాయాలు అయ్యాయి.అందులో విశ్వనాథ్ (35), హరతి(24), తేజశ్రీ(26), మంజుల(34) మంజుల(40) లకు గాయాలు అయ్యాయి. అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండటంతో వారు స్వయంగా పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.మహిళలు అందరూ ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ప్రమాదస్థలానికి చేరుకొని సహాయక చర్యలు అందించి,క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చారు.ఈ ప్రమాదం పై కేసునమోదు చేసుకొన్నట్లు ఎస్సై నాగేశ్వరావు తెలిపారు.

## వ్యాసరచన పోటీలు



**రాయికల్ రురల్ సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ వారి ఆధ్వర్యంలో కన్వీనర్ బట్టు రాజేందర్ సూచనల మేరకు రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో బుధవారం ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు కృతజ్ఞత పరిపూర్ణ జీవనమునకు మార్గం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్,ఉపాధ్యాయులు జె.రాజేశం,పి.రాజశేఖర్, ఎ.పద్మ, చెరుకు మహేశ్వర శర్మ, గుండెటి తరంగిణి ఎ.రజిత, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కాగా వ్యాసరచన లో పాఠశాల లో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి జిల్లా స్థాయి కి పంపిస్తామని తెలిపారు

## బోయకొండ దసరా మహోత్సవానికి చల్లా బాబుకు ఆహ్వానం





**చౌడేపల్లి సెప్టెంబర్ 10 రిపబ్లిక్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఈనెల 23 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అర్చకులతో కలిసి పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిలకు ఆహ్వానం పలికారు అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలయ ప్రధాన అర్చకుడు గంగిరెడ్డి అర్చకులు,సుధాకర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో రాయికల్ విద్యార్థులకు బంగారు పతకాలు



**రాయికల్ పట్టణం. సెప్టెంబర్ 10. ( రిపబ్లిక్ న్యూస్)**కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో రాయికల్ పట్టణానికి చెందిన పద్మశాలి అయిదుగురు పిల్లలు బంగారు పతకాలు సాధించినందున వారిని మన రాయికల్ మండల పద్మశాలి సేవా సంఘం అభినందించరు కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు శ్రీ గాజంగి అశోక్ ఉపాధ్యక్షులు భోగ రాజశేఖర్ %ఖు% ప్రధాన కార్యదర్శి పారి పల్లి నారాయణ సహాయ కార్యదర్శి కడకుంట్ల మనోహర్ కోశాధికారి ఎనుగందుల గణేష్ ప్రచార కార్యదర్శి శ్రీపతి లక్ష్మీనారాయణ జిల్లా సంఘం కోశాధికారి తుమ్మ రాజేశం రాష్ట్ర కార్యదర్శి జక్కుల చంద్రశేఖర్ మరియు చిలువేరి విజయ్ బొమ్మ కంటి నవీన్ గోసికొండ నరేష్ తడుక రత్నాకర్ సిరిపురం మల్లేశం సంఘ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# వైద్య విద్యలో టెక్నాలజీ వినియోగం కీలకం

## డా. తుమ్మలూరి శిద్ధయ్య



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
"మారుతున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వైద్యవిద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచుకోవాలి" అని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ విశ్రాంత రిజిస్ట్రార్, ఎఐసీటీఈ ఎక్స్‌పర్ట్ మెంబర్, నాక్ పీర్ టీమ్ చైర్మన్ డా.తుమ్మలూరి శిద్ధయ్య అన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యా లయంలో "అధునాతన టెక్నాలజీ వైద్య విద్యలో అన్వయం జాతీయ విద్యా విధానం 2020" అంశంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేథ, ఎఐ టూల్స్ వాడకం వల్ల వైద్యసేవలు సులభమయ్యా యని, ల్యాబ్స్, ఆపరేషన్ థియేటర్లు, ఆధునిక మౌలిక వసతుల పెంపుతో నాణ్యమైన చికిత్సలు అందించవచ్చని తెలిపారు. అధునాతన శస్త్ర చికిత్సలు అందరికీ చేరువ చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని, మెడికల్ కాలేజీలు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు కాపాడుకునేలా కృషి చేయాలని సూచించారు.

# దసరా సెలవులు మహాలయ అమావాస్య (సెప్టెంబరు 22 వ తేదీ) నుండి ఇవ్వాలి: ఆప్టా

**అమరావతి -ప్రతినిధి సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో విజయ దశమి (దసరా) ముఖ్యమైనది. ఈ పండగ కోసం గతములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహాలయా అమావాస్య నుంచి దశమి వరకు సెలవులు ఇచ్చే అనవాయితీ ఉంది. అయితే ఈ సంవత్సరం కొత్తగా 24 వ తేదీ నుండి ఇచ్చారు. కాబట్టి దానిని మార్చి రాష్ట్రం లో అన్ని పాఠశాల లకు మహాలయ అమావాస్య నుండి సెలవులు అనగా సెప్టెంబర్ 22 నుండి సెలవు లు ప్రకటించాలని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) సంఘం పక్షాన మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు పాఠశాల విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు పాఠశాల విద్యా శాఖ కమిషనరు లేఖ ద్వారా వ్రాత పూర్వకంగా విజ్ఞప్తిచేయడం జరిగింది.మన ప్రక్క తెలుగు రాష్ట్రం తెలంగాణ లో కూడా మహాలయ అమావాస్య నుండి పాఠశాల లకు సెలవులు ప్రకటించారని, మన రాష్ట్రం లో ఈ నెల 24 నుంచి సెలవులు ఇచ్చారని, అలా కాకుండా మహాలయ అమావాస్య నుండి అనగా నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవలు ఇచ్చి హిందువుల మనోభావాలను గౌరవించాలని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షులు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావు పత్రిక లకు తెలియచేశారు.

ANDHRA PRADESH PRIMARY TEACHERS' ASSOCIATION
APPTA
AMARAVATI

# సురక్షిత తాగునీటి సరఫరాకు కలెక్టర్ ఆదేశాలు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్10 (రిపబ్లిక్ న్యూస్)**
తాగునీరు కలుషితం కాకుండా అప్రమత్తంగా ఉండాలిడ్రెయిన్లలో డీ సిల్టేషన్‌కు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలియాంటీ లార్వల్ ఆపరేషన్స్, మెడికల్ క్యాంపులు నిర్వహించాలి జిల్లాలో ప్రజలకు సురక్షిత తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. తాగునీటి వనరులు, ఫిల్టర్ పాయింట్లు, రిజర్వాయర్ల ను నిరంతరం పరిశీలించి క్లోరినైజేషన్ చేయాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు, యాంటీ లార్వల్ ఆపరేషన్స్, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీపీవో పి.లావణ్య కుమారి, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిర్మాణానికిశంకు స్థాపన

**రాయికల్ రురల్ సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో 12 లక్షల నీదులతో అంగన్వాడి భవన నిర్మాణానికి,వడ్డెర కాలనీ గ్రామంలో 12 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, %జణూా% మమత, %వీ=ా% నాగార్జున,%ఎజూశీ% సుష్మ, %ూజు% ప్రసాద్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ %ూవీజ% ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి,పాక్స్ చైర్మన్ లు ధీటి రాజిరెడ్డి,ఏనుగు మల్లారెడ్డి, నాయకులు అచ్యుత రావు,
కోల శ్రీనివాస్, రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి,అనుపురం శ్రీనివాస్,మగ్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,తిరుపతి గౌడ్,ముఖీద్,మల్లయ్యా,కిషన్ రావు,రామ స్వామి,మన్నెకుండ్ల నర్సయ్య,నర్సయ్య,మహబూబ్,స్వామి రెడ్డి,అంజన్న,శ్రీనివాస్,రాజేశం,పోచయ్య, సాయగౌడ్, మల్లేశం, ప్రవీణ్,గోపి,రవి, నాయకులు,ఉపాధ్యాయులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ అడుగుజాడల్లో నడవడమే ఆమెకు మనం ఇచ్చే ఘనమైన నివాళి

## - చెన్నూర్ లో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు





**మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 10. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
తెలంగాణ సాయుధ పోరాట వీరనారి కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు నిర్వయించాలని, సిపిఎం చెన్నూర్ కార్యదర్శి బోడెంకి చందు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక రాజన్న కాలనీలో ఐలమ్మ ఫొటో కు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం నిజాం నవాబు, విస్నూర్ రామచంద్ర రెడ్డీ, దేశ్ ముఖ్ లు, పటేళ్లు, పట్వారీలు అయినటువంటి, భూస్వాములకు వ్యతిరేకంగా ఎర్ర జెండా చేతపట్టి, ఎదురు తిరిగిన వీరనారి ఐలమ్మ అని అన్నారు. అలాంటి గొప్ప చరిత్ర కలిగిన ఐలమ్మను పాలకులు కుట్ర పూరితంగా ఒక కులానికి పరిమితం చేసి చూపడం అన్యాయం అన్నారు. ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండె చప్పుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు శ్యామల ఉమారాణి, బి. నాగజ్యోతి, సిడం సమ్మక్క, బోడ్ల సరిత, తుమ్మ రేణుక, బోగె సత్యం, బోయిరె రమాదేవి, యామిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత, రక్షణే ధ్యేయంగా విజిబుల్ పోలీసింగ్

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో... ముమ్మరంగా వాహనాల తనిఖీలు.











**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 10)**
జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూలు పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ లు చేపట్టారు.
ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు.
అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహన చోదకులు ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులను, సెల్ ఫోన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు గురించి అవగాహన చేస్తున్నారు.
రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తల సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.
గొడవలకు దూరంగా ఉండాలని , సైబర్ మోసాలు, మహిళలపై నేరాలు, బాల్యవివాహాలు, సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత పై అవగాహన చేశారు.
గంజాయి , మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల గురించి ప్రజలకు వివరించారు .
అదేవిధంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు.

# యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఫల్యం

**కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతు కన్నీళ్ళ కష్టాలు**
**పస్తులతో రైతులు క్యూలో నిలబడడం సిగ్గుచేటు**
**తక్షణమే యూరియా సరఫరా చేయాలి**
**మాజీ రాష్ట్ర బీసీ కమిష్ సభ్యులు శుభప్రద్ పటేల్**
**యురియా కోసం క్యూ లైన్ లో నిల్చున్న రైతులకు పండ్లు పంపిణీ చేసిన పటేల్ .**







**తాండూరు సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతో
తెలంగాణ రాష్ట్రంలో రైతులు రోడ్లపైకి వచ్చి కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర మాజీ బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు.
బుధవారం తాండూర్ పట్టణంలోని ఎల్మకన్నే ప్రాథమిక వ్యవసాయం సహకార సంఘం వద్ద యురియా కోసం క్యూలైన్లో నిల్చని పడి కాపులు కాస్తున్న రైతులను రాష్ట్ర మాజీ బీసీ
కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్
పండ్లను పంపిణీ చేశారు. పస్తులు తో వచ్చిన రైతుకు పండ్లు పంపిణీ చేయడం పై రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ రైతులకు ఇస్తున్న యూరియా బస్తాలు వాటి నిలువల పై సహకార సంఘం అధికారులతో ఆరా తీశారు.
అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...
సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో రైతుల కష్టాలు చూస్తుంటే గుండె తరుక్కుపో తుందని అన్నారు. అన్నం పెట్టే రైతన్న పస్తులతో యూరియా కోసం ఎండలో నిల్చవడం కంటతడి పెడుతున్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల రైతులు రోడ్ల పై రావడం చూస్తుంటే రాష్ట్ర పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు యూరియా లెక్కలు చెప్తుంటే యూరియా నిలువలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ బడా నాయకులై ఇళ్లల్లో యూరియా బస్తాలు నిల్వ ఉన్నాయని దీనిద్వారా అర్థమవుతుందని అన్నారు దక్షమే అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. కేంద్రం ఇవ్వకపోవడం రాష్ట్రం సరఫరా చేయకపోవడం గతంలో లేని పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అందరికీ అర్థమవుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతో సీజన్ లేని సమయంలోనే ఎరువులను తెచ్చి రైతులకు అవసరమైనప్పుడు సరఫరా చేసేవాడని గుర్తు చేశారు. కానీ నేటి ప్రభుత్వాలు ఆ సోయి లేకుండా వ్యవహరించడం రైతులను కన్నీటి కష్టాలకు మూల కారణమని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడే యూరియాను వెంటనే పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాను , అబిద్ చావుస్ , సాయి కుమార్ , మల్లేశం , శ్రీధర్ , మనోహర్ తదితరులు ఉన్నారు

# సహకార శక్తికి పునాది గుడివాడ

## -కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం



**గుడివాడ, సెప్టెంబర్ 10** గుడివాడ అంటే కృష్ణాజిల్లా అని, కృష్ణాజిల్లా అంటే గుడివాడ అని, వ్యవసాయానికి పెట్టింది పేరు గుడివాడ అని, ఈ నేల రైతు స్ఫూర్తి, సహకార శక్తి, అభివృద్ధికి పునాది అని మాజీ మంత్రి, కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. బుధవారం గుడివాడలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల శిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ, కైకలూరు, పామర్రు, గన్నవరం నియోజకవర్గాలకు చెందిన 90 మంది అధ్యక్షులు, డైరెక్టర్లు సహకారరంగ బలోపేతానికి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెట్టెం మాట్లాడుతూ "రైతే దేశానికి అన్నదాత" అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తి సహకార రంగానికి పునాది. ఆయన కలల్ని నెరవేర్చడమే టీడీపీ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఈ నేల మీద పుట్టి తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి రైతు సంక్షేమానికి మార్గదర్శకమైందని ఆయన అన్నారు. పిఎసిఎస్, సహకార బ్యాంకుల అభివృద్ధికి ఆయన రూపకల్పన చేసిన విధానాలు భవిష్యత్తులో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది అవుతాయని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిజాయితీ, పోరాట పటిమ రైతు, యువత, కార్మికులకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్నాయని అన్నారు.దేశవ్యాప్తంగా సహకార రంగాన్ని పునరుజ్జీవింపజేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా కృషి పిఎసిఎస్ లకు దిక్సూచి అవుతోందని చెప్పారు.పిఎసిఎస్ అధ్యక్షులు రైతుల సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారాలు చూపడం, రుణాలు, ఎరువులు, సీడ్స్ సరఫరా, పంటల మార్కెటింగ్, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడం, డిజిటల్ రికార్డింగ్, ఆధునిక సేవల వినియోగం ద్వారా వ్యవస్థను సమర్థవంతంగా మార్చడం, సిబ్బందికి నాయకత్వం, ప్రేరణ అందించడం వంటి భాధ్యతలు నెరవేర్చాలన్నారు. పిఎసిఎస్ వ్యవస్థ బలపడితే రైతు బలపడతాడని, రైతు బలపడితే రాష్ట్రం బలపడుతుందని అన్నారు. శిక్షణ తరగతులు చివరి రోజు పిఎసిఎస్ అధ్యక్షులకు శిక్షణ ఇచ్చిన రమణారావు, కోటేశ్వరరావులను నెట్టెం రఘురాం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శామ్ మనోహర్, జీఎం చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎంఆర్ వడ్లను..అమ్ముకున్న మిల్లర్

## ప్రభుత్వానికి రూ 6.30 కోట్ల టోకరా

### యజమానికి ప్రభుత్వ అధికారుల నోటీసులు పోలీసు కేసు నమోదు ఇద్దరి రిమాండ్






**తాండూరు సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం నమ్మకంతో వడ్లను బియ్యంగా మార్చేందుకు ఒప్పందం పుచ్చుకున్న ఓ రైస్ మిల్ ప్రభుత్వానికి కోట్ల రూపాయలను ఎగణమం పెట్టింది. సుమారు ఆ రైస్ మిల్ రూ.6 కోట్ల 38 లక్షల 51 వేల రూపాయలను కాజేశింది. సీఎం సొంత జిల్లాలో ఈ వ్యవహారం జరగడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైస్ మిల్ ఓనర్ ఫిర్యాదుతో చీటింగ్ చేసిన ఇద్దరు వ్యక్తులను తాండూరు పోలీసులు రిమాండ్ కి తరలించారు.

ఈ వ్యవహారం పై తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...తాండూర్ కు చెందిన రంగారెడ్డి డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ కు చెందిన కృష్ణ సాయి రైస్ మిల్ ఇండస్ట్రియల్ తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్లను బియ్యంగా మార్చేందుకు 2022లో ఒప్పందం కుదురుచుకుంది, దీంతో 2022 - 23 సంవత్సరానికి 142 క్వింటల్లా వడ్లను అలాగే 2023 - 24 సంవత్సరానికి 17,265 క్వింటల వడ్లు మొత్తం 48 క్వింటల వడ్లను బియ్యంగా మార్చేందుకు





ప్రభుత్వం అందించింది.
దీంతో రవి గౌడ్ సరైన సమయానికి బియ్యం ప్రభుత్వానికి అందించకపోవడంతో రాష్ట్ర సివిల్ సప్లై అధికారులు రవి గౌడ్ కు రూ. 6 కోట్ల 38 లక్షల 51 వేల పెనాల్టీతో అందించారు. ఇదిలా ఉంటే నోటీసులు అందుకున్న రవి గౌడ్ తన మిల్లును తాండూర్ కు చెందిన సంతోష్ కుమార్ అతని , భార్య స్వేత ( ప్రభుత్వ టీచర్ )పార్ట్నర్ చెల్లా వెంకటేష్ లీజ్ కి ఇచ్చినట్లుగా ఒప్పందం కుదర్చుకున్నట్లుగా రవి గౌడ్ ప్రభుత్వానికి అందజేశాడు. అయితే తనని లీజ్ కు తీసుకున్న వ్యక్తులు మోసం చేశారని ఇట్టి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు ఒప్పందం కుదిరించుకున్న సంతోష్ కుమార్, చెల్లా వెంకటేష్ లను అదుపులోకి తీసుకొని విచారించగా రవి గౌడ్ కు డబ్బులు ఇస్తామని చెప్పి నాలుగు చెక్కులను అందించినట్లుగా తెలిపారు. ఆ చెక్కులు బ్యాంకు అకౌంట్లు వేయగా అవి బౌన్స్ అయ్యాయి, ఇట్టి విషయంతో పోలీసులు కూడా చెల్లా వెంకటేష్, సంతోష్ కుమార్ లను నిందితులుగా చేర్చి విచారణ చేపట్టారు. దీంతో తాము బ్లాక్ లో బియ్యాన్ని అమ్మినట్లుగా బట్టబయలైంది.
ఫోర్జరీ ఏ కాక ప్రభుత్వాన్ని కూడా మోసం చేసినందుకు వీరిద్దరిని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించినట్లుగా డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి తెలిపారు. అలాగే అక్రమంగా బియ్యం పై వచ్చిన డబ్బును ఎక్కడ పెట్టారో ఆ విషయాన్ని కూడా దర్యాప్తు చేస్తున్నట్లుగా డిఎస్పి తెలిపారు.

# బిజెపిలో చేరిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
చెన్నూర్ నియోజవర్గం కోటపల్లి మండలం కొండం పేట గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ కార్యకర్తలు, ఆ పార్టీకి రాజనామా చేసి, మొత్తం 75 మంది కార్యకర్తలు, బిజెపి పార్టీ నరేంద్ర మోడీ చేస్తున్న, అభివృద్ధి పనులకు సంక్షేమ ఫలాలకు, ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరారు. కోటపల్లి మండల జనరల్ సెక్రెటరీ వడ్లకొండ రాజేష్ ఆధ్వర్యంలో మాల్క కొమురయ్య ఉమ్మడి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ సమక్షంలో, బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్, మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ దుర్గం అశోక్, ద్వారా బిజెపి పార్టీలో చేరి సభ్యత్వం తీసుకోవడం జరిగింది. బిజెపి కండువ కప్పుకున్న కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో కోటిపల్లి మండల మాజీ అధ్యక్షులు మంత్రి రామయ్య, భీమారం ప్రబారి కాసెట్టి నాగేశ్వరరావు, కోటపల్లి మండల జనరల్ సెక్రెటరీ కందుల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు పెద్దింటి లచ్చన్న, నక్కనపల్లి బిజెపి సీనియర్ నాయకుడు అడ్డూరి నవీన్ కుమార్, తదితరులు



పాల్గొన్నారు. హర్ష సంతోష్, హర్ష శేఖర్, కుర్సింగు రజినీకాంత్, కుర్ సింగ్ సాయికిరణ్, కుర్సింగ్ సంతోష్, కుర్ సింగ్ శేఖర్, గావిడి వెంకటేష్, కుర్సింగ రాజ్, పంతకానీ మహేందర్, మాని పెల్లి సుమంత్, కణాకుల నాగరాజు, అర్ష తిరుపతి, పంతకాని మారయ్య, పైడి పోచయ్య, సోదరి రాజయ్య, జాడి రామయ్య, రామిల్ల రమేష్, జలం పెల్లి నారాయణ, ఆరే మహేష్, వడ్లకొండ దుర్గయ్య, తదితరులు కొండం పేట గ్రామము నుండి మంచిర్యాలకు స్వచ్ఛందంగా వచ్చి బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకున్నందుకు, కొటపల్లి మండల జనరల్ సెక్రెటరీ కొండపెట్ట గ్రామస్తులకు, ధన్యవాదాలు తెలిపారు.

# నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంమనూర్ మండలం లోని బాధల్ గావ్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా అర్హులైన బహు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలను సహాయం అందిస్తున్న సందర్భంగా బాధల్ గావ్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
అనంతరం ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఎమ్మెల్యే తో మాట్లాడుతూ ఇండ్లను తొందరగా నిర్మించుకోవాలని ఇండ్ల నిర్మాణాన్ని బట్టి బిల్లును మీ ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే లబ్ధిదారులతో అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.



## కేంద్రంతో కుమ్మక్కు వల్లే యూరియా కష్టాలు

### ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

**విజయవాడ, సెప్టెంబర్ 10** :రాయితీ డబ్బులకు ఆశపడి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం వల్ల రైతులకు యూరియా కష్టాలు ఎదురయ్యాయని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు రైతులకు వివరించారు. బుధవారంచల్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం, మేకవారిపాలెం పిఎసిఎస్ లను చల్లపల్లి మండలం సిఐటియు కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బండారు కోటేశ్వరావుతో కలిసి సందర్శించి యూరియా పంపిణీ విధానంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రానికి నలభై లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగ పది హేను లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం తగ్గించి, ఆ రాయితి డబ్బులు తీసుకునేందుకు ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. సొసైటీలలో యూరియా పంపిణీ చేస్తారని సమాచారం అందుకున్న రైతులు కౌలు రైతులు ఉదయాన్నే సొసైటీల వద్దకు చేరి యూరియా కోసం పడిగాపులు కాశారు. ఎకరానికి అరకట్ట యూరియా ఇస్తామని అధికారులు ప్రకటించటంతో విదాసి చెందిన రైతులు వాగ్వివాదానికి దిగారు. గతంలో ఇచ్చిన వారికి కాకుండా ఈరోజు చిన్న సన్నకారు రైతులకు యూరియా పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**రాయికల్ పట్టణం.సెప్టెంబర్ 10. ( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ పట్టణ గుడేటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణ మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 12 లక్షల రూపాయల విలువగల చెక్కులను,56 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 56 లక్షల 6వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ద

# వీరనారి చాకలి ఐలమ్మకు నివాళులు




**మల్లాపూర్ సెప్టెంబరులి11 ( రిపబ్లిక్ న్యూస్)** భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జ్వలించిన నిప్పుకనిక, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,తెలంగాణ తెగువకు చిరునామాగా నిలిచిన వీర వనిత, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, సబ్బండా వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన రేగుంట రజక సంఘ సభ్యులు.
ఇట్టి కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వినీత గారు, కారోబార్ సుదాకర్, రజక సంఘం అధ్యక్షులు కలకోట గంగాధర్, గ్రామ ఉపాద్యాక్షులు పిప్పెర రమేష్, బిజెపి ఐటిసెల్ కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ బండారి వెంకటేష్, రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గనవేని మల్లేష్, వేములవాడ దేవరాజం, మరియు రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ కుటుంబ సభ్యులను పరామర్శించిన సురభి నవీన్



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** మెట్ పెల్లి మాజీ జడ్పీటీసీ కాటిపెల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమారుడు కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందగా, బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారి నివాసానికి వెల్లి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సురభి నవీన్ కుమార్ వెంట బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వున్నారు.

# రాక్ గార్డెన్ ను సందర్శించిన మంత్రి



**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 10,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** బుధవారంకర్నూలులోని ఓర్వకల్లు రాక్ గార్డెన్ ను పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అనంతపురం నుంచి విజయవాడకు ప్రయాణం మధ్యలో కర్నూలు చేరిన మంత్రి కందుల దుర్గేష్ రాక్ గార్డెన్ను సందర్శించి, మాట్లాడారు. సహజ సిద్ధంగా ఏర్పడిన రాతివనం, చెరువు, ఆకర్షణీయ రాళ్ల ఆకృతులు అపూర్వమైన ప్రకృతి అందాలని మంత్రి అభివర్ణించారు. రాక్ గార్డెన్లో వసతుల గురించి టూరిజం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి

**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 10,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం నాడుమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయుటకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుటకు గాను రేపు ఉదయం 11 గంటలకి %MGNREGS% కార్యాలయం నందు క్షేత్ర సహాయకులు, టెక్నికల్ సహాయకులు, సీనియర్ మెట్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశం పూర్తయిన తదుపరి పదోన్నతి పై వెళ్లుచున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి /ప్రోగ్రాం అధికారి ఎం శ్రీనివాసులు గారికి ఉపాధి హామీ తరపున చిరు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది కావున పాత్రికేయులందరూ వీలు చేసుకుని హాజరు కావలసినదిగా కోరడమైనది. మద్దేశ్వరమ్మ ఏపీఓ %MGN-REGS% ఓర్వకల్

## టియూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ మెంబర్ గా బివి.రంగారావు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** టియూడబ్ల్యూజే (ఐజేయూ) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బివి.రంగారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయనను జిల్లా కార్యవర్గం, కోరుట్ల ఐజేయూ ప్రతినిధులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగుల గోపాల చారి, సహాయ కార్యదర్శి చింత నరేశ్, ఈసీ మెంబర్లు ఇందూరి నరేష్, నిమిషకవి రాజేష్, బాసెట్టి హరీష్, శంకర్ గౌడ్, హైదర్ అలీ, సాజిద్, రఘు, సాకేత, బట్టు హరికృష్ణ, చలిగంటి వినోద్ కుమార్, మిట్టపెల్లి రమణ, కట్టెకోల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న నారాయణఖేడ్ కోర్టులో లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి: కల్హేర్ ఎస్ఐ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11రిపబ్లిక్ న్యూస్**



13న నారాయణఖేడ్ కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని కల్హేర్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ.. భార్య భర్తల కేసులు, ఆస్తి తగాదాలు, పెట్టి కేసులు, పేకాట ఇతర కేసులు రాజీ పడే అవకాశం ఉందని చెప్పారు. రాజీ మార్గమే రాజా మార్గం అని పేర్కొన్నారు. పాత కేసులకు రాజీ పడి ఎలాంటి తప్పులు చేయకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు.

## తిరుపతిలో జరిగే కార్యనిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### : వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్న ఓబులేసు



**చౌడేపల్లి సెప్టెంబర్ 10 రిపబ్లిక్ న్యూస్** పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లి మండలంలో వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్న ఓబులేసు పత్రిక విలేకరులు సమావేశంలో తిరుపతిలో ఈనెల 11 జరగబోయే ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యక్రమానికి విజయవంతం చేద్దామని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులేసు పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాలు ఊపొందుకుంటున్నాయని, అంతేకాకుండా ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ఎస్సీలపై దౌర్జన్యాలు జరుగుతున్న కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. వీటన్నింటికి పరిష్కారం కోసం ఈ నెల 11న తిరుపతిలో జరిగే సమావేశానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఎస్సీలందరూ తప్పక హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, పుంగనూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాంక్ రెడ్డప్ప, మండల అధ్యక్షుడు గోవిందయ్య, చౌడేపల్లి సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్, నాయకులు పవన్ రాయల్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

### తెలంగాణ భవన్లో హెల్ప్లైన్ ఏర్పాటు

హైదరాబాద్త **సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** నేపాల్లో అల్లర్లు, రాజకీయ అస్థిరత నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం అక్కడి పౌరులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్లో ఒక ప్రత్యేక హెల్ప్లైన్ను ఏర్పాటు చేసింది. నేపాల్లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతానికి, ఏ తెలంగాణ పౌరుడికి గానీ గాయాలు లేదా అదృశ్యమైనట్లు ఎలాంటి నివేదికలు అందలేదు.అయినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ, అలాగే కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, అక్కడ ఉన్న తమ పౌరుల భద్రతను, అలాగే వారిని సురక్షితంగా వెనక్కి రప్పించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో లంబాడి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో లంబాడి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా వక్తలుగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు, సురేష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ సురేష్ మరియు లంబాడి సంఘాల బానోతు రాజు నాగేష్ శ్రీరామ్ రవి వినోద్ నారాయణ సతీశ్ పందు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

వక్తలు మాట్లాడుతూ,



తెల్లం వెంకట్రావు, సోయం బాపురావు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలనే తప్పుడు ప్రచారం చేయడం ఖండనీయమని, అలాంటి నేతలను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను స్వర్గీయ ఇందిరాగాంధీ గారు లంబాడీలకు చట్టబద్ధత కల్పించి ఎస్టీ జాబితాలో చేర్చారని, ఈ హక్కులు ఎవరి దయా దక్షిణం వల్ల లభించలేదని స్పష్టం చేశారు.కావాలని ఆదివాసి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ లంబాడీ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు.తద్వారా ఈ విధమైన తప్పుడు ప్రచారం వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో లంబాడి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పాఠశాల, హాస్టల్ భవనాల స్టాండర్డ్స్ ను వెంటనే పరిశీలించాలి

**లింగంపల్లి గురుకుల పాఠశాల హాస్టల్ భవనం కుప్పకూలిన ఘటన**

**విద్యార్థులు ఉండేందుకు ప్రత్యామ్నాయం చూడాలి**

**కొత్త భవనాల నిర్మాణం కోసం వెంటనే నిధులు కేటాయించాలి**

**సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లింగంపల్లి ఆశ్రమ పాఠశాల హాస్టల్ బిల్డింగ్ కుప్పకూలిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. భారీ వర్షాలకు గోడలన్నీ తడిసి కుప్పకూలినట్టు అర్థమవుతుంది. ఇటువంటి సమయంలో భారీ వర్షాలు పడిన సమయంలో పాతకాలం నాటి కట్టడాలను వాటి సామర్థ్యాన్ని పరీక్షించాల్సిన అధికారులు నిర్లక్షంగా వ్యవహరించడం వల్లనే ఈ భవనం కుప్పకూలిందనేది చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. స్కూలు నడుస్తున్న సమయంలో హాస్టల్ భవనం కూలిపోవడంతో పిల్లలకు ఎటువంటి ప్రాణహాని జరగలేదు. ఒకవేళ రాత్రిపూట కూలిపోయి ఉంటే ఘోర ప్రమాదం జరిగి ఉండేది.. ఇప్పటికైనా ప్రభుత్వ హాస్టల్లో శిథిలావస్థకు చేరిన భవనాల లిస్టు తయారుచేసి వాటి సామర్థ్యాన్ని పరీక్షించి అక్కడి విద్యార్థులని ఉంచడమా లేదా తరలించడం లాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గాయపడిన ముగ్గురు విద్యార్థులు జహీరాబాద్ హాస్పిటల్ లో చేసిత్స పొందుతున్నారని తెలిసింది మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి

# పెద్ద సంఖ్యలో బయలుదేరి టిడిపి నాయకులు







**గుత్తి సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జరుగుతున్నటువంటి సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాని కి గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల నుంచి టిడిపి పట్టణ అధ్యక్షులు ఎంకే చౌదరి ఆసుపత్రి కమిటీ మెంబర్ చికెన్ సీనా మాజీ కౌన్సిలర్ సుంకన్న వారు మాట్లాడుతూ అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి భారీ ఎత్తున వార్డు మరియు పట్టణ మండలం వివిధ గ్రామాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లడం జరిగినది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం తోనే ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమని నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ అధ్యక్షులు ఏం కే చౌదరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ సీనా మాజీ కౌన్సిలర్ సుంకన్న ఈరన్న గౌడ్ కె.బి రామకృష్ణ ధర్మాపురం గోవిందు కృష్ణారావు శ్రీనివాస్ చౌదరి సురేంద్ర చౌదరి ఓబుళపతి సీతా రాముడు ఆనంద్ వీరాంజనేయులు పెద్దరాయుడు రామానాయుడు పెద్దన్న మద్దిలేటి ఊబిచర్ల ఆయకట్టు చైర్మన్ శ్రీనివాసులు రాజేంద్ర చిదంబరం టిడిపి నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పట్టుదల ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలి: కంగ్టి సీఐ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, కంగ్టి సెప్టెంబర్ 11రిపబ్లిక్ న్యూస్** పట్టుదల ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలని %జ×% వెంకట్ రెడ్డి,కంగ్టి, కల్హేర్, సిర్గాపూర్ మండలాల ప్రజలకు సూచించారు. నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా మీడియా తో మాట్లాడారు. క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకొని విలువైన జీవితాన్ని కోల్పోరాదని తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని, జీవితంతో విరక్తి చెందిందని తొందరపాటుతో సూసైడ్ చేసుకోవడం సరికాదన్నారు. ఆత్మహత్య తో సాధించేదేది లేదన్నారు.



## సంగారెడ్డి జిల్లా లో 238 మందికి జీపీవోలకు పోస్టింగ్ ఇస్తూఉత్తర్వులు జారీ:జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11రిపబ్లిక్ న్యూస్** ఇటీవల గ్రామ పాలన అధికారులుగా నియామక పత్రాలు అందుకున్న 238 మందికి పోస్టింగ్ ఇస్తూ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉత్తర్వులు జారీ చేశారు. మండల కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న మరో 87 మందికి ఇన్చార్జ్ నియమించారు. పోస్టింగ్ పొందిన వారు సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆమె సూచించారు.



# వాటర్ వర్క్స్‌లో రౌడీ అధికారి జులుం

## కిందిస్థాయి సిబ్బందిపై తిట్ల పురాణం -మనస్థాపంతో ఆస్పత్రి పాలవుతున్న సిబ్బంది

## మంత్రి ఫరూక్ కలెక్టర్ కు ఫిర్యాదు కు సిద్ధం

**నంద్యాల సెప్టెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల మున్సిపాలిటీ గత కొద్ది నెలలుగా ఏదో ఒక ఆరోపణలతో ఆ బాసు పాలవుతున్నది. మున్సిపాలిటీ లోని కొన్ని విభాగాలలో కొందరు అధికారులు దొంగ బిల్లులతో స్వాహా చేస్తున్నారని పుకార్లు ,ఇంటి పన్ను మార్చుకోవడానికి నెలలకు కొద్ది తిరిగి రిటైర్డ్ ఆర్మీ జవాన్ మనస్థాపనతో మరణం, మరికొన్ని సంఘటనలు మరువకముందే రౌడీ అధికారి జులుం వలన సిబ్బంది ఆస్పత్రిపాలవడం సంచలనం అయ్యింది. గత రెండు నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్ బండి శేషన్న మున్సిపాలిటీ లోని అవినీతిని, అధికారులను కట్టడి చేయాలని ప్రయత్నిస్తున్న సాధ్యం కావడం లేదు. వాటర్ వర్క్స్ లోని ఉన్నత అధికారి రౌడీ ప్రవర్తన వలన విభాగంలోని సిబ్బంది అంతా తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం అండదండ పుష్కలంగా లభించడంతో ఈ రౌడీ అధికారి జులుం ప్రదర్శనకు అంతులేకుండా పోయిందని సిబ్బంది గగ్గోలు పెడుతున్నారు .వాటర్ వర్క్స్ లోని కిందిస్థాయి సిబ్బంది మొత్తం ఈ రౌడీ అధికారి జులుంకు గురైన వారే నని మున్సిపాలిటీలో చర్చించుకుంటున్నారు .గత కొద్ది నెలల క్రితం వాటర్ వర్క్స్ లోని




ఫిట్టర్ను తీవ్రంగా బూతులు తిట్టడంతో ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి ప్రయత్నించారు ఈ రౌడీ అధికారి విభాగంలో పనిచేసే అటెండర్లు ఇప్పటికీ నలుగురు ఈ అధికారి జులుమును భరించలేక మారిపోవడం ఈ అధికారి రౌడి చర్యలకు పరాకాష్టగా చెప్పుకోవచ్చు.దీంతో ఇతర విభాగాల అధికారులు కలగజేసుకొని పరిస్థితిని విషమించకుండా రౌడీ అధికారికి నచ్చజెప్పి సిబ్బందికి మంచి మాటలు చెప్పి ఆ సంఘటనను కప్పిపుచ్చడం జరిగింది. అయినా ఈ రౌడీ అధికారి తన తీరు మార్చుకోకుండా తన జులుం ఇంకా పెంచుతూనే సిబ్బందిని మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. సోమవారం ఒక ఫిట్టర్ను తీవ్ర అసభ్య పదజాలంతో తిడుతూ కించపరచడంతో మనస్థాపానికి గురై ఇంటికి వెళ్లి అనారోగ్యం పాలయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి అనారోగ్యం పాలన ఫిట్టర్ కు చికిత్స చేయిస్తున్నారు .కిందిస్థాయి సిబ్బంది తప్పు చేస్తే ఒకటికి రెండుసార్లు హెచ్చరించాలి లేకుంటే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. అంతేగాని తమ ఇంట్లో పని చేసే పని మనుషులను తిట్టినట్టు సిబ్బందిని నోటికొచ్చినట్టు బూతులు ఎలా తిడతారంటూ సిబ్బంది మనోవేదనకు గురవుతున్నారు .దీంతో వాటర్ వర్క్స్ లో కాకుండా మున్సిపాలిటీలోని ఇతర విభాగాలలో సిబ్బంది కూడా ఈ రౌడీ అధికారి జులుం కు వ్యతిరేకంగా పోరాడాలని సిద్ధమయ్యారు. పోరాటంలో భాగంగా మైనార్టీ మంత్రి ఫరూక్ కు సోమవారం ప్రజాస్పందనలో కలెక్టర్కు ఫిర్యాదు చేయాలని సిద్ధమవుతున్నారు .దీంతో ఇతర ఉన్నతాధికారులు సిబ్బంది ఫిర్యాదు చేయకుండా వీరికి నచ్చజెప్పడానికి తలకిందులు అవుతున్నట్టు సమాచారం.

**ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటా**
**- కమిషనర్ బండి శేషన్న**

బాధిత సిబ్బంది ఎవరు నాకు ఫిర్యాదు చేయలేదు. ఫిర్యాదు చేస్తే అధికారిపై చర్యలు తీసుకుంటాను.

## నేపాల్ లో చిక్కుకున్న నంద్యాల జిల్లా వాసులు కోసం హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు.

**నంద్యాల, సెప్టెంబర్ 10,(ప్రజా రిపబ్లిక్):** నేపాల్ లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా... నంద్యాల జిల్లాకు సంబంధించి విద్యార్థులు లేదా జిల్లా వాసులు ఎవరైనా నేపాల్ లో ఉన్నట్లయితే... జిల్లాలోని వారి కుటుంబ సభ్యులు నంద్యాల జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు 08514- 293903 కు ఫోన్ చేసి తెలపవచ్చని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రకటనలు తెలిపారు.ద

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనంతపురం పర్యటన



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్10 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అనంతపురం పర్యటనలో మంత్రులు, మహిళా శాసనసభ్యులు, ప్రముఖ నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సతీసమేతంగా తన నివాసానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.తన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ తంగిరాల సౌమ్య ప్రజా సేవలో పరస్పర సహకారం ప్రాధాన్యతను గుర్తు చేశారు. స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పర్యటన విజయవంతమైందని తెలిపారు.



### పారిశ్రామికవేత్తల నుంచి అందిన దరఖాస్తులకు

## అనుమతులు వెంటనే జారీ చేయాలి

### -జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్



**నంద్యాల, సెప్టెంబర్ 10,(ప్రజా రిపబ్లిక్):**సింగిల్ డెస్క్ విధానం ద్వారా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ మాట్లాడుతూ... జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 1094 దరఖాస్తులు అందగా సింగల్ డిస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 1076 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశారని ఇంకా మిగిలిన 17 దరఖాస్తులను నిర్దిష్ట గడువులోపు తగిన పరిష్కారం అందించాలని అధికారులకు సూచించారు.జిల్లాలో చిన్న మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ పావలా వడ్డీ విద్యుత్తు సేల్ టాక్స్ తదితర రాయితీల కింద జిల్లాలో ఉత్పాదన సేవా రంగాల్లోని 20 యూనిట్లకు మొత్తం 350.48 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం తెలియజేసింది.ఈ సమావేశం నందు సభ్యులకు నూతనంగా ప్రవేశపెట్టిన పారిశ్రామిక విధానముల ఆచరణ కొరకు విడుదల చేసిన విధి విధానాలను వివరించి నూతన పరిశ్రమల స్థాపనకు వారు సహకరించవలసిందిగా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్ మహబూబ్ బాషా, ఎల్డీఎం రవీందర్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, రవాణా శాఖ అధికారి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కళారాధన వక్తృత్వ పోటీలలో ప్రతిభ చూపిన బాలలు.

### తెలుగు, ఆంగ్ల భాష లలో జూనియర్ సీనియర్ విభాగాలలో ఉపన్యాస ప్రతిభ చూపిన 200 మంది విద్యార్థులు

**నంద్యాల,సెప్టెంబర్ 10,(ప్రజా రిపబ్లిక్):** కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో ఈనెల 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా బుధవారం టౌన్ హాల్ ప్రాంగణంలో జూనియర్, సీనియర్ విభాగాలలో జరిగిన తెలుగు, ఆంగ్లం వక్తృత్వపు పోటీలలో బాలలు చక్కటి ఉపన్యాసాలు ఇచ్చి ప్రతిభ కనబరిచారు.తెలుగులో"విద్యార్థి దశలో చదువుతోపాటు కళలు,క్రీడల ప్రాధాన్యత "అంశంపై, ఆంగ్లంలో "కృత్రిమ మేధ ప్రయోజనాలు, దుష్పరిణామాలు"అన్న అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జూనియర్, సీనియర్ విభాగాలలో తెలుగు,ఆంగ్ల భాషలలో కలిపి 200 మంది పైగా



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం.

విద్యార్థులు తమ వక్తృత్వపు ప్రతిభను చాటారు.ఎటువంటి వేదికా భయం లేకుండా,చక్కటి భాషలో,స్పష్టమైన ఉచ్చారణతో విద్యార్థులు చేసిన ప్రసంగాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, సీనియర్ సభ్యులు మేడం చంద్రశేఖర్, కార్యాలయ కార్యదర్శి వెంకటేశ్వర్లు పోటీలను పర్యవేక్షించగా,తెలుగు వక్తృత్వ పోటీలకు నరేంద్ర,కమలాకర్,గోపాల కృష్ణ,నీలకంఠమాచారి, ఆంగ్ల భక్తులతో పోటీలకు అవ్వారు శేషఫణి,సుజాత,మంజుల, చంద్రహాస్ రెడ్డి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

గురువారం పోటీలు: ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్ ప్రాంగణంలో సేమ్ పది గంటలకు సామాజిక అంశాలపై చిత్రలేఖనం పోటీలు సబ్ జూనియర్ సీనియర్ విభాగాలలో ఉంటాయి. 12 గంటలకు హిందీలో జూనియర్, సీనియర్ విభాగాలలో "దేశ రక్షణలో సైనికుల త్యాగ నిరతి "అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహిస్తారు.

### నంద్యాల జిల్లాలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్

## ఎంపిక ఇంటర్వ్యూలు విజయవంతంగా పూర్తి

**నంద్యాల, సెప్టెంబర్ 10,(ప్రజా రిపబ్లిక్):** నంద్యాల జిల్లాకు సంబంధించి బుధవారం జిల్లా రవాణా అధికారి కార్యాలయం ఛాంబర్లో హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్ పోస్టుల ఇంటర్వ్యూలు విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి కే.తులసీదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ఇంటర్వ్యూలను జిల్లా రవాణా అధికారి, నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్, డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్, ఆఫీస్ సూపరింటెండెంట్ (నంద్యాల డిపో), ఎస్సి కార్పొరేషన్ కర్నూలు ఎగ్జిక్యూటివ్



డైరెక్టర్లతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.మొత్తం 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 12 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వారిలో 10 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో ఒక మహిళా అభ్యర్థి ఉన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ సీనియారిటీ మరియు వయస్సు ప్రమాణాల ఆధారంగా ఎంపిక జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శివశంకర్ రెడ్డి, ఆర్టీసీ డిఎం వినయ్ కుమార్, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్ ఏ సుధాకర్ ఎస్సీ కార్పొరేషన్ ఈవో ఎం విజయలక్ష్మి, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.







## జనసేనాని తో గుంతకల్ జనసేన నేత వాసగిరి మణికంఠ

**గుంతకల్ సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం పట్టణం సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభలో పాల్గొనడానికి అనంతపురం నగరానికి విచ్చేసిన జనసేన పార్టీ అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని హెలిప్యాడ్ నందు పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానంలో భాగంగా మొక్కను బహుకరించి స్వాగతం పలికిన గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ అనంతరం గుంతకల్ స్పిన్నింగ్ మిల్లు కార్మికుల వీఆర్ఎస్ బకాయిలు, మిల్ పునర్ ప్రారంభం లేదా ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేసేలా చూసి కార్మికులకు మరియు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వచ్చేలా చూడాలని వినతి పత్రం అందజేశారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com